



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శనివారం 29 నవంబర్ 2025


# అభివృద్ధిపై చర్చకు మేం సిద్ధం

## 11 ఏండ్ల మోడీ చేసిన అభివృద్ధి పై చర్చకు మీరు సిద్ధమా..? ..జగ్గారెడ్డి




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

రెండోసారి..మూడో సారి దొంగ ఓట్లతోనే మీరు అధికారం లోకి వచ్చారు రాహుల్ గాంధీ చెప్పింది నిజం రాజకీయాల్లో అలుగుడు అనే పదం నాకు నచ్చదు రాజకీయాల్లో అలుగుడు అంత బుద్ధి తక్కువ పని ఇంకొకటి ఉండదు నెహ్రూ FCI తెచ్చి పేదలకు ఆకలి తీర్చారు ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయం చేశారు.. పేదలకు భూములు పంచింది రాజీవ్ గాంధీ 18 ఏండ్ల యువకులకు ఓటు హక్కు ఇచ్చారు సోనియా గాంధీ.. రాహుల్ గాంధీ లు.. ఉపాధి హామీ పథకం తెచ్చి పేదలకు పని కల్పించారు రాహుల్ గాంధీ..సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు మోడీ..అమిత్ షా దేశానికి ఏం చేశారు రాహుల్ గాంధీ తెలంగాణ ఇచ్చారు..బీజేపీ నేతలు మోదీ తో తెలంగాణకు ఏం తెచ్చారు? రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్...మంత్రులు ఉచిత బస్సు.. ఐదు వందలకు సిలిండర్.. రేషన్ కార్డులు..సన్నబియ్యం ఇస్తున్నారు లక్ష్మణ్ మీ అమ్మ ని అడిగితే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ దేవునీ లాంటి వాళ్ళని చెపుతుంది..నువ్వు బీజేపీ లో ఉన్నవని మైక్ ల ముందు చెప్పకపోయిన నీ చెవిలో నైనా చెప్తుంది. జగ్గారెడ్డి బీజేపీ లక్ష్మణ్ వయస్సు 69 ఏండ్లు స్వాతంత్రం వచ్చి 78 ఏండ్లు బీజేపీ లక్ష్మణ్ అప్పటికి పుట్టలేదు రాహుల్ గాంధీ ఇంట్లో మూడు ఎంపీ సీట్లు అవసరమా అని అడిగాడు లక్ష్మణ్ చరిత్ర ను ఎవరు కాదనలేం... అధికారం రావడం..రాకపోవడం అనేది సపరేట్ ఇష్యూ మీరు పుట్టకముందు స్వాతంత్ర్యం వచ్చింది స్వాతంత్ర ఉద్యమం లో దేశానికీ రాహుల్ గాంధీ కుటుంబం ఆస్తులు ఇచ్చింది

### ఈ దైర్యం మీ దగ్గర ఉందా..?

నెహ్రూ ప్రధాని అయ్యాక దేశ ప్రజలు కడుపు నిండా తిండి పెట్టాలని..వ్యవసాయం అభివృద్ధి గురించి ఆలోచించారు దేశంలో FCI ఏర్పాటు చేసి... కరువు వచ్చినా పేదలకు అన్నం పెట్టే ఆలోచన చేశారు నెహ్రూ . దేశ స్వతంత్ర ఉద్యమం లో కానీ... దేశ నిర్మాణం లో కానీ మోడీ.. అమిత్ షా

మిగతా 2 లో..

# అన్ని సర్పంచులు కాంగ్రెస్‌వే

**కుల్చారంసూర్య మేజర్ న్యూస్ ..........**

మెదక్ జిల్లా కొల్చారం మండలం కుల్చారం మండలం లోని అన్ని గ్రామాలలో సర్పంచులు కాంగ్రెస్ వే నాగుల గారి మల్లేష్ గౌడ్ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ విజయ దంక మోగించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ అన్నారు శుక్రవారం నాడు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు అన్ని గ్రామాలలో లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ పథకాలు లబ్ధి చేకూరిందని ప్రతి గడప గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి



మిగతా 2 లో..

# 11 వ అంతర్ జిల్లా బాస్కెట్ బాల్ టౌర్నమెంట్ ప్రారంభం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డిలో శుక్రవారం అంతర్ జిల్లా బాస్కెట్బాల్ టోర్నమెంట్ ను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా ఖచ్చితంగా అవసరం పిల్లలు ఆరోగ్యం గా ఉండాలంటే క్రిడలు అవసరం ఎంతైనా ఉందని అన్నారు క్రీడల అభివృద్ధి కోసం అడిగిన వెంటనే తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కొరకు 10 కోట్లు మంజూరు చేసారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు మన రాష్ట్రం నుండి అంతర్జాతీయ బాస్కెట్ బాల్ క్రీడల ఆడి స్వర్ణ పథకం సాధించిన అమ్మయిలను సత్కరించారు ఎమ్ పి రఘునందన్ మాట్లాడుతూ క్రీడల ద్వారా గౌరవం కీర్తి లభిస్తాయని తల్లితండ్రులు పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని కోరారు తన ఎమ్ పి నిధులనుండి పది రోజులలో లైటింగ్ ఇంకో కొత్త బాస్కెట్ బాల్ కోర్ట్ కు నిధులు ఇస్తానని అన్నారు ఇట్టి కార్యక్రమంలో బాస్కెట్బాల్

మిగతా 2 లో..

# బెల్ట్ షాపులు పెడితే తాట తీస్తా

## హద్నూర్ ఎస్ఐ సుజిత్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామాల్లో వివిధ దుకాణాల్లో బెల్టు షాపులు పెట్టి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే తాట తీస్తానని హద్నూర్ ఎస్ఐ సుజిత్ హెచ్చరించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా మండలంలోని చీకూర్తి గ్రామంలో గ్రామానికి చెందిన గుల్ల దత్తు, ఏక్ నాథ్ రెడ్డిలు, కాకిజన్వాడ గ్రామానికి చెందిన చాకలి బోజరాజు రమేష్ లు తమ షాపుల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం నాడు హద్నూర్ పోలీసులు దాడి చేసి వివిధ బాటిల్స్ ను సీజ్ చేసి స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సుజిత్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో బెల్ట్ షాపులు పెట్టవద్దని, ఎన్నికల నిబంధనలను పాటించాలన్నారు. అలాగే కొందరు కిరాణా, పాన్ షాప్, కూల్ డ్రింక్స్ షాపుల పేరుతో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ఆక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తమ సిబ్బందితో దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు అయ్యేంతవరకు పల్లెల్లో ఎవరు కూడా బెల్ట్ షాపులు పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. ఎన్నికల నిబంధనలను పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# అభివృద్ధిపై చర్చకు మేం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

బ్యాంకులను తెచ్చింది ఇందిరా గాంధీ బాలానగర్ BDL.లాంటి కంపెనీలు తెచ్చింది కాంగ్రెస్ ఎక్కడైనా బీజేపీ ఇలాంటి కంపెనీలు తెచ్చింది అని చెప్పగలుగుతారా.?

రాజీవ్ గాంధీ ప్రధాని అయ్యాక..18 ఏండ్లకే ఓటు హక్కు ఇచ్చారు. దేశంలో ఐటీ అభివృద్ధి కి రాజీవ్ గాంధీ ఆలోచనలే కారణం . హైటెక్ సిటీ డిజైన్ అంతా రాజీవ్ గాంధీ టెక్నాలజీ నుండే తెచ్చారు. కర్ణాటక.. హైదరాబాద్ లో ఐటీ టెక్నాలజీ ఇలా ఉంది అంటే రాజీవ్ గాంధీ వల్లనే

## ఇలాంటి అభివృద్ధి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఉందా..?

పీవీ నరసింహారావు ను ప్రధాని చేసింది కాంగ్రెస్. ఆయన విగ్రహాలు కేసీఆర్ ట్యాంక్ బండ్ పై.. బీజేపీ పార్లమెంట్ లో పెట్టారు. పీవీ నీ ప్రధాని చేయకపోతే brs..bjp విగ్రహాలు పెట్టేదా..? . సర్దార్ పటేల్.. నెహ్రూ కేబినెట్ లో హోంమంత్రి . బీజేపీ వాళ్ళు పటేల్ మా వాడు అని చెప్పుకుంటున్నారు. సోనియాగాంధీ..రాహుల్ గాంధీలకు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా రెండు సార్లు మన్మోహన్ సింగ్ కి ఇచ్చారు ఉపాధి హామీ పథకం తెచ్చి పేదలకు పని కల్పించారు ఇంత చరిత్ర కలిగిన కుటుంబానికి మూడు పదవులు అంటావా..? నీకేమైనా ఆలోచన ఉందా..?.నోరుంది అని మాట్లాడితే ఎట్లా..?మీ అమ్మని..నాన్న ను అడుగు గాంధీ కుటుంబం గురించివాళ్ళు చెప్తారు..దేవుళ్ళ తర్వాత దేవుళ్ళు వాళ్ళు అనికాంగ్రెస్ పుట్టింది 140 ఏండ్ల క్రితంమీ పార్టీ పుట్టింది 40 ఏండ్ల క్రితంమీ చరిత్రకు..మా పార్టీ చరిత్రకు తేడా లేదా..? 100 ఏండ్లు తేడా ఉంది మీకు మాకుమీరు ఇప్పుడు వచ్చి రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతున్నారు లక్ష్మణ్.. మీకు . బీజేపీ పార్లమెంట్ బోర్డు మెంబర్..దేశం కోసం ఏం చేశావని నీకు మూడు..నాలుగు పదవులునువ్వా..మా రాహుల్ గాంధీ గురించి మాట్లాడేది రాహుల్ గాంధీ ది త్యాగాల కుటుంబం.మీ బీజేపీ లో ఎవరైనా త్యాగం చేశారా..?మోడీ ప్రధాని అయ్యి 12 ఏండ్లు అయ్యింది.. ఏదైనా పెద్ద కంపెనీ తెచ్చాడా ..?చర్చకు సిద్ధమా..? మోడీ హయంలో ఏం చేశారు.. మేమేం చేశాం అని చర్చకు సిద్ధమా దొంగ ఓట్లతో గెలుస్తూ వస్తుంది రెండో సారీ..మూడో సారి అధికారంలోకి వచ్చింది దొంగ ఓట్లతోనే సంగారెడ్డి ప్రజలు ఇచ్చిన అవకాశం తో ఎంతో అభివృద్ధి చేశా నేను నారాజ్ అయ్యేంత వీక్ లీడర్ ను కాదు రాజకీయాల్లో అన్ని ప్రశ్నలకు ఒకేసారి సమాధానం ఉండదు సంగారెడ్డి dcc "ర్మలనే వద్దన్నారుదామోదర రాజనర్సింహ ఏది డిసైడ్ చేస్తే అదే ఫైనల్ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేస్తుంది ఉచిత బస్సు సక్సెస్ రాష్ట్రం



అంతా సన్న బియ్యం ఇస్తున్నాం రేషన్ కార్డు లు ఇస్తున్నాం ఐదు వందల బోనస్ ఇస్తున్నాం రాహుల్ గాంధీ చెప్పిండు..రేవంత్ ఇస్తున్నాడు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం హైడ్రా లో brs అనుకూల అధికారులు ఉన్నట్టున్నారూ చెక్ చేసుకోండి అని చెప్పింది నిజమే అని జగ్గారెడ్డి అన్నారు.

# ఊర్లో అందరి నీటి, ఇంటి పన్నులు కట్టేస్తా..

## సర్పంచ్ అభ్యర్థి వినూత్న ఆఫర్.. ఎక్కడంటే?







ఎన్నికలు మొదలయ్యాయంటే చాలూ.. పోటీలో ఉండే అభ్యర్థులు ఓటర్ల వద్దకు క్యూ కడుతారు. వాళ్ల నుంచి ఓట్లు పొందేందుకు ఓటర్లకు రకరకాల హామీలను ఇస్తుంటారు. మరికొందరు ఓటర్లకు స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకొని.. తనను గెలిపిస్తే.. ఈ సమస్యలను పరిష్కరిస్తానని చెబుతుంటారు. తాజాగా తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇలాంటి ఘటనే వెలుగు చూసింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. దీంతో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఇప్పటి నుంచే ఓటర్లను ఆకర్షించేందుకు రకరకాల వ్యూహాలను రచిస్తున్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలో ఇలానే సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థిగా నిలబడిన ఒక వ్యక్తి ఎన్నికల్లో తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామంలోని అందరి ఇంటి నీటి పన్నులు తానే చెల్లిస్తానని హామీ ఇచ్చాడు.వివరాల్లోకి వెళ్తే.. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామానికి చెందిన రావేళ్ళ కృష్ణారావు ఈ సారి సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్దమయ్యాడు. ఈ మేరకు గ్రామస్తులకు అతను ఓ బంపర్ ఆఫర్ ప్రకటించారు. తనను సర్పంచ్ గెలిపించాలని అలా చేస్తే గ్రామంలోని అందరి ఇంటి నీటి పన్ను తానే చెల్లిస్తానన్ననాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో మేనిఫెస్టో విడుదల కూడా విడుదల చేశారు. అంతేకాకుండా దేవాలయాల ఉత్సవాలకు నిధులు, ఇంటింటికి ఉచిత మినరల్ వాటర్, పెళ్ళిళ్ళు, జాతరలకు ఉచిత డీజే, మైక్లు అందిస్తానని మేని ఫెస్టోలో పేర్కొన్నాడు.అయితే కృష్ణారావు విడుదల చేసిన మేనిఫెస్టో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. గ్రామంలోని వీరన్న స్వామి ఆలయం కోసం ఒక ఎకరం భూమి విరాళంగా ఇవ్వడంతో పాటు, ఐదు సంవత్సరాలు ఇంటి పన్ను తానే చెల్లిస్తానని కృష్ణారావు చెప్పడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వాటితో పాటు ప్రతి నెల ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచిత మందులు పంపిణీతో పాటు.. బాగా చదివే విద్యార్థులకు ప్రతి తరగతి నుండి ఇద్దరికి ప్రతి సంవత్సరం 2,000 స్కాలర్‌షిప్ ఇస్తామని మ్యానిఫెస్టో ప్రకటించాడు. ఇప్పుడు ఈ మేనిఫెస్టో జిల్లా లో చర్చనీయాంశంగా మారింది.

# 11 వ అంతర్ జిల్లా బాస్కెట్ బాల్ టౌర్నమెంట్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

అసోసియేషన్ రాష్ట్ర అదేక్షులు శ్రీధర్ రెడ్డి గారు,రాష్ట్ర చైర్మన్ జకీర్ హుస్సేన్ రాష్ట్ర కోశాధికారి చంద్రశేఖర్, జిల్లా అద్యక్షులు రమేష్ సాల్మన్ రెడ్డి కార్యనిర్వాహక సభ్యులు కూన సంతోష్,శ్రీకాంత్ గౌడ్, రేవంత్, హేమంత్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సర్పంచులు కాంగ్రెస్‌వే

(మొదటి పేజీ తరువాయి..)

రేవంత్ రెడ్డి దేనని దీనితోపాటు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సొంత నిధులతో పోషిత ఆహారం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ప్రతి గ్రామాన వార్డు సభ్యులు సర్పంచ్ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు మెదక్ జిల్లాలోని కొల్చారం మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు గడపగడపకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నాడు మండల కేంద్రమైన న్యాల్కల్ తోపాటు గుంజోటి, చాల్కి, మామిడ్గి, మిర్జాపూర్ ఎన్ తదితర పోలింగ్ కేంద్రాలను హద్నూర్ ఎస్ఐ సుజిత్ తో కలిసి జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హన్మంత్ పరిశీలించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పారదర్శక వాతావరణం కల్పించాలని సిబ్బంది సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా ఇబ్బందులకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి తమకు సహకరించాలని కోరారు. అంతకు ముందు మండలంలోని ఆయా గ్రామాల్లోని నామినేషన్, పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# మరుపు మంచిది కాదు..!

'ఇంటి తాళం చెవి ఎక్కడ పెట్టానో మర్చిపోయాను ఇది నార్మల్ కదా?' అని అందరం ఒక్కసారైనా అనుకున్నాం. కానీ కొన్ని మరచిపోతున్న విషయాలు సాధారణ వయసు ప్రభావం కాకుండా, అల్జీమర్స్ వ్యాధి లక్షణాలు కావచ్చు. ప్రపంచవ్యాప్తంగా 5.5 కోట్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. భారత్‌లోనే ..'ఇంటి తాళం చెవి ఎక్కడ పెట్టానో మర్చిపోయాను ఇది నార్మల్ కదా?' అని అందరం ఒక్కసారైనా అనుకున్నాం. కానీ కొన్ని మరచిపోతున్న విషయాలు సాధారణ వయసు ప్రభావం కాకుండా, అల్జీమర్స్ వ్యాధి లక్షణాలు కావచ్చు. ప్రపంచవ్యాప్తంగా 5.5 కోట్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. భారత్‌లోనే 40 లక్షలు! ఈ సమస్యను మొదటి దశలోనే గుర్తిస్తే 30–50% నియంత్రించవచ్చు. అల్జీమర్స్? వచ్చే ముందు కనిపించే లక్షణాలేవో తెలుసుకుందాం..కొత్త సమాచారం గుర్తుంచుకోలేకపోవడం.. నిన్న ఏమి తిన్నారో, ఎవరితో మాట్లాడారో గుర్తులేదంటే జాగ్రత్త.రోజువారీ పనుల్లో ఇబ్బంది.. గ్యాస్ ఆఫ్ చేయడం, డబ్బు లెక్కలు, షాపింగ్ లిస్ట్ ఈ సాధారణ పనులు కూడా గందరగోళంగా మారితే అనుమానించాల్సిందే.తేదీ, సమయం, సీజన్ మర్చిపోవడం.. 'ఇవాళ ఏం రోజు?' అని రోజూ అడగడం మొదలైతే జాగ్రత్తగా ఉండాల్సిందే.వస్తువులు తప్పుడు చోట పెట్టడం.. ఒకచోట పెట్టే వస్తువును మరో చోట పెట్టడం, తాళం చెవులు ఫ్రిజ్‌లో, రిమోట్‌ను షూరాక్‌లో పెట్టడం వంటివి. నిర్ణయాలు తీసుకోలేకపోవడం.. ఏం ధరించాలి, ఏం కొనాలి అనే చిన్న చిన్న విషయాల్లోనూ గందరగోళం. మూడ్, వ్యక్తిత్వంలో ఆకస్మిక మార్పులు.. ఎప్పుడూ నవ్వే వ్యక్తి ఒక్కసారిగా ఏడుస్తూ, అనుమానంతో ఉంటే కాస్త జాగ్రత్తగా ఉండాల్సిందే.సోషల్ యాక్టివిటీస్ నుంచి దూరంగా ఉండటం.. స్నేహితులతో కలవడం, గేమ్స్ ఆడటం మానేయడం. దారి తప్పడం.. ఇంటికి వచ్చే రోడ్డు కూడా గుర్తులేకపోవడం. రాత, భాషలో మార్పులు.. వాక్యాలు పూర్తి చేయలేకపోవడం, తప్పులు రాయడం.ఇవన్నీ ఒక్కసారిగా రాకపోవచ్చు. కానీ 3-4 లక్షణాలు కనిపిస్తే వెంటనే న్యూరాలజిస్ట్‌ను కలవడం మంచిది. ముందస్తుగా ఈ సమస్యను కనుక్కుంటే మందులు, జీవనశైలిలో రోజూ 30 నిమిషాల వాకింగ్, మెడిటేషన్, ఆరోగ్యకరమైన ఆహారం వంటి చిన్నచిన్న మార్పులు సమస్యను నియంత్రణలో ఉంచుతాయి. మర్చిపోవడం వయసుతో వచ్చే సహజ ప్రక్రియ కావచ్చు, కానీ కొన్నిసార్లు అది మనిషిని మర్చిపోయేలా చేసే వ్యాధి కూడా కావచ్చు.. జాగ్రత్తగా ఉండండి!%చీలుజు%: పైన పేర్కొన్న అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే జారీ చేయబడినవి.. వీటిని మేం ధృవీకరించలేదు.. వీటిపై మీకు సందేహాలు ఉంటే వైద్యులను సంప్రదించండి.

# అయ్యప్ప భక్తుల సందడితో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నిర్వహించిన మహా పడిపూజ....

జిఎంఆర్ నాయకత్వంలో మహా పడిపూజకు భక్తుల విశేష స్పందన...
భక్తజన సంద్రంతో అయ్యప్ప శరణు ఘోషతో మారుమోగిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్...
భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు...
ఆధ్యాత్మిక వాతావరణంలో జిఎంఆర్ ఆధ్వర్యంలో మహా పడిపూజ...







**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కన్నుల పండుగ నిర్వహించారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన పూజారులు ప్రత్యేక పూజలు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రాంతం శాంతి అభ్యున్నతి దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. భక్తుల అంతులేని విశ్వాసమే మహా పడిపూజ వైభవానికి కారణమని పేర్కొన్నారు. ఆధ్యాత్మికత మనిషికి శాంతిని సమాజానికి ఐక్యతను అందిస్తుందని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం మరింత భక్తి శ్రద్ధతో మహా పడిపూజ నిర్వహించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి కావాల్సిన సహకారం ఎల్లప్పుడూ అందిస్తున్నామని ఆయన అన్నారు. అయ్యప్ప స్వామి సేవలో భాగమవడం తనకు దైవానుగ్రహంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శన భాగ్యం పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, దుబ్బాక శాసనసభ్యులు ప్రభాకర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, గూడెం కుటుంబ సభ్యులు,వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా నరసింహారెడ్డి అలవేణి నామినేషన్

## కొండాపూర్ నుంచి భారీ ర్యాలీ ప్రదర్శన





**కొండాపూర్ మేజర్ న్యూస్**

సర్పంచ్ పదవికి కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి సతీమణి అలవేణి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కొండాపూర్ గ్రామం నుండి భారీ ర్యాలీగా తొగర్ పల్లి పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. నరసింహారెడ్డి అలవేణి మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో కొండాపూర్ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల, ముఖ్యంగా గ్రామస్తుల మద్దతు ముక్తకంఠంతో ఆశీర్వదిస్తున్నందుకు జీవితాంతం రుణపడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత భారీ ఎత్తున పాల్గొని ర్యాలీకి వచ్చారు

# ఇస్మాయిల్ ఖాన్ పేటలో సర్పంచ్ అభ్యర్థిగా రఘు నామినేషన్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గోనె రఘు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తన అనుచరులతో వచ్చి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ అందజేశారు. ఇస్మాయిల్ ఖాన్ పేటలో తన గెలుపు ఖాయమని ప్రజలు తమ వైపే ఉన్నారని ఇస్మాయిల్ ఖాన్ పేట గ్రామం అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన అన్నారు.

# మండలంలో జోరుగా నామినేషన్లు



**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

సదాశివపేట మండలంలోని గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు జోరుగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఎంకేపల్లి లో శేఖర్, పెద్దాపూర్ లో లావణ్య శ్రీనివాస్, గొల్లగూడెం లో జోగయ్య నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేయడంతో గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంది ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నాయకులు తీవ్రంగా శ్రమిస్తున్నారు.



# ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం

**సంగారెడ్డి మీడియా న్యూస్ ప్రతినిధి**

మండల పరిధిలోని చిన్నచెల్మెడ గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ 5వ వార్షికోత్సవ. వేడుకలు గ్రామానికి చెందిన కలాలి అంజమ్మ గౌడ్, కలాలి లక్ష్మీ అడువయ్య గౌడ్ ల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగానే శనివారం నాడు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవం ముగింపు సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# టీఆర్టీఎఫ్ మెదక్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

## జిల్లా అధ్యక్షుడుగా ఎం ప్రణీద్ కుమార్




**రామాయంపేట మేజర్ న్యూస్**

టీఆర్టీఎఫ్ జిల్లానూతన కమిటీ అధ్యక్షులు గా ఎమ్ ప్రణీద్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా కె నర్సింగ రావు లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారని రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ ప్రకటించారు. రామాయంపేట లో జరిగిన టీఆర్టీఎఫ్ కౌన్సిల్ సమావేశంలో వారు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ.ఉపాధ్యాయుల సమస్యల సాధనలో టీఆర్టీఎఫ్ రాజీ లేని పోరాటం చేస్తుందని అన్నారు. మెదక్ జిల్లా కార్యవర్గం నిర్ణయం మేరకు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం శుభ పరిణామం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి రాష్ట్ర కన్వీనర్ ప్రభాకర్ రావు పాల్గొన్నారు.టీఆర్టీఎఫ్ మెదక్ జిల్లా నూతన కమిటీ:అధ్యక్షులు ఎమ్ ప్రణీద్ కుమార్ ప్రధాన కార్యదర్శి: కె నర్సింగరావు గౌరవ అధ్యక్షులు: బి ఐలయ్య అసోసియేట్ అధ్యక్షులు:డి మోహన్ శర్మ అదనపు ప్రధాన కార్యదర్శి:వి విఠోభ ఉపాధ్యక్షులు:అబ్దుల్ రషీద్ డి వెంకటేష్ దేవరాజ్ ఏ రమేష్వరమేష్ జి ప్రవీణ్ కార్యదర్శులు:వినయ్ ఎమ్ ప్రమోద జి హరీష్ జాకీర్ చిరంజీవి ప్రశాంత్ రెడ్డి జి రాజేశ్వర్ రెడ్డి మహిళా కార్యవర్గ సభ్యులు:డి సుజాత కె రోహిణి జయంతి ఎం శ్రీలత బి రేణుక ఆర్ అనిత పి లావణ్య దివ్య తేజ ఎం సంగీత కె స్వప్న ఎన్ కవిత రాష్ట్ర కౌన్సిలరర్స్ :బి ఐలయ్య వి వెంకన్న ఎస్ అజయ్ టీ పవన్ కుమార్ వి శ్రీనివాస్బి వెంకట్ రెడ్డి




### క్రీడాభిమానులను ఆకట్టుకుంటూ ప్రారంభమైన

# కోకో క్రీడోత్సవాల ఆరంభం..

## లాంచనంగా ప్రారంభించిన గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్చెరువు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 44వ తెలంగాణ అండర్ 14 కొ కొబాల బాలికల అంతర్ జిల్లాల ఛాంపియన్షిప్ 2025 పోటీలను టీజీ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కోకో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జంగ రాఘవరెడ్డి తో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పటాన్చెరు నియోజకవర్గ కేంద్రాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా నిరంతరం ఉచిత శిక్షణ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు.



రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీలకు సైతం ఆతిథ్యం అందించబోతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న క్రీడోత్సవాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదిలాబాద్,మెదక్ ,వరంగల్, హైదరాబాద్,రంగారెడ్డి,కరీంనగర్ జట్లు ఆరంభం నుంచి ఆధిక్యం సాధించి మ్యాచ్ తమ పంటలోకి తెచ్చుకున్నారని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో ప్రభాకర్, సిఐ వినాయక రెడ్డి,సుధాకర్ రెడ్డి, యాదగిరి యాదవ్ ,విజయకుమార్, హరికిషన్, శ్రీకాంత్, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు బ్యాంకు లో కొత్త అకౌంట్ తీసుకోవాలి

**రామాయంపేట మేజర్ న్యూస్**



గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు అకౌంట్ తీసుకోవాలని నిజాంపేట్ ఎంపీడివో రాజిరెడ్డి తెలిపారు అలాగే ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలలో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు తప్పనిసరిగా బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ లలో కొత్త అకౌంట్ ప్రారంభించి అందులో నుండి మాత్రమే ఎన్నికల ఖర్చులు జరపాలని సూచించారు.



# చెకి మూకీ పోటీ రాష్ట్ర స్థాయికి ఎంపీక

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట పట్టణం లోని మంజీర విద్యాలయం విద్యార్థులు శుక్రవారం నాడు నర్సాపూర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది .పదవ తరగతి ఎం మహతి 9వ తరగతి ఎస్ అఖిల ఎనిమిదవ తరగతి వి శివకుమార్ లు పాల్గొన్నారు. కరీంనగర్ లో డిసెంబర్ 12- 14 మధ్య లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలో ఎంపికైన విద్యార్థులు పాల్గొంటారు.రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలను గ్రామ యువజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి తన జీవితాన్ని త్యాగం చేసి సమానత్వానికి ప్రతిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘాల నాయకులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, కొమ్మాట బాబు, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, గరుగుల శ్రీనివాస్, సూరా రాములు, బండారి చంద్రయ్య, సామల మహేష్, కరుణాకర్ రెడ్డి, బండారి ప్రశాంత్,బాబు, ఎల్లం యాదవ్,పంపరినగేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# చలో సిద్దిపేట దీక్షా దివస్ కు తరలిరండి...

## జిల్లా బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి...



**దుబ్బాక మేజర్ న్యూస్....**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేసిన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు సందర్భంగా అయన మాట్లాడుతూ దీక్షా దివస్ చరిత్ర లో నిలిచిపోయిన చారిత్రక రోజును గుర్తు చేసుకోవడానికి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆదేశాల మేరకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మార్గదర్శకత్వంలో నేడు జిల్లా లోని బి ఆర్ ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ చారిత్రక రోజును మరోసారి గుర్తు చేసుకోవడానికి ఇందులో మీరు భాగస్వామ్యం కావాలని గులాబీ శ్రేణులకు ఆహ్వానం పలుకుతున్నామన్నారు. దుబ్బాక నియోజకవర్గం లోని బి ఆర్ ఎస్ శ్రేణులు నేడు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు భూంపల్లి చౌరస్తాలో గల తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి అక్కడి నుంచి బైక్ ర్యాలీ తో తిమ్మాపూర్ మీదుగా సిద్దిపేట రూరల్ పోలీసు స్టేషన్ వద్ద గల డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అక్కడి నుంచి కోటి లింగాల దేవాలయం సమీపం లోని తెలంగాణ తల్లి విగ్రహానికి వందన సమర్పన చేసి ముస్తాబాద్ చౌరస్తాలో గల ఆచార్య జయ శంకర్ సర్ విగ్రహానికి పూల మాల వేసి సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని చారిత్రాత్మక 1531వ రోజుల రిలే నిరహార దీక్ష కు చిహ్నంగా ఏర్పాటు చేయబోయే పైలాన్ కు భూమిపూజ చేసుకొని రంగధాం పల్లి అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి పొన్నాల దగ్గరలోని సిద్దిపేట జిల్లా పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొని కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా బి ఆర్ ఎస్ శ్రేణులు దుబ్బాక నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు మండల గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్ యూత్ విద్యార్థి సోషల్ మీడియా ప్రతినిధులు గులాబీ శ్రేణులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

# కుటుంబ నియంత్రణ అపరేషన్‌లో పురుషులు బాగస్వామ్యం కావాలి ....

**పుల్కల్ మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు కుటుంబ నియంత్రణ అపరేషన్?లో? పురుషులు బాగస్వామ్యం కావాలని పుల్కల్? ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సాయికిరణ్? ఓ ప్రకటనలో కోరారు. డిసెంబర్ 4 వరకు వ్యాసెక్టమి శస్త్ర చికిత్సల పక్షోత్సవం జరుగుంతుందన్నారు. పెరుగుతున్న జనాభాను అరికట్టేందుకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్?లు స్త్రీలు మాత్రమే చేసుకుంటున్నారని, పురుషులకు ఈ ఆపరేషన్? సులువుగా చేయవచ్చాని తెలిపారు. పురుషులకు శరీరానికి ఏలాంటి కోత,కుట్లు లేకుండా కుటుబ నియంత్రణ (వ్యాసెక్టమి) ఆపరేషన్ కేవలం 5 నిమిషాలలో పూర్తి అవుతుందని అన్నారు. పురుషులు ఈ అపరేషన్? చేసుకుని ఆరోగ్యమైన, సంతోషకరమైన ధాంపత్య జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ అపరేషాన్? వలన శరీరం పటుత్వానికి గాని, ధాంపత్య జీవితానికి గాని ఏలాంటి ఇబ్బంది ఉండదని పూర్తి వివారాలకు డాక్టర్? సాయికిరణ్? ఫోన్? నంబర్? 9100119199 ను సంప్రదించాలని, లేదా మీ పమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.

# గన్ని బ్యాగులు లేక రైతుల తీవ్ర ఇబ్బందులు



**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని జాలపల్లి గ్రామంలో గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గత వారం రోజులుగా గన్ని బ్యాగులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ అన్నారు. శుక్రవారం కొనుగోలు కేంద్రాన్ని పలు రైతులతో కలిసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గన్ని బ్యాగులు లేకపోవడంతో అధికారులకు గ్రామ రైతులు ఫోన్ చేసిన పట్టించుకోవడంలేదని వాతావరణ శాఖ సూచన మేరకు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రైతులు కొనుగోలు కేంద్రాన్ని తీసుకొచ్చిన ధాన్యానికి సరిపడా గన్ని బ్యాగులు తెప్పించాలని కోరారు. దీంతో మండల ఏపీఎం ఖాత ప్రకాశం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల ధాన్యానికి సరిపడా గన్ని బ్యాగులను తెప్పించాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. రైతులు అధికారుల నియమ నిబంధనలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించి రాష్ట్ర ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిసి, సెంటర్ నిర్వాహకులు తదితరులు

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలతో పాటు పలు అంశాలపై మద్దూరు మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల లో గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని లేనివారు వాహనం నడపడం చట్టనిత్యా నేరమని అన్నారు. 18 ఏళ్ల లోపు పిల్లలు వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని దీనివల్ల కలిగే పరిణామాలు ప్రమాదాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష జరిమానాలు విధించడం జరుగుతుందని సూచించారు. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీటు బెల్టు పెట్టుకోవాలని అతివేగం సిగ్నల్స్ పాటించకపోవడం వంటి ఇతర రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డించాలి

## జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

వచ్చే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో శత శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు బాగా కష్టపడాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నంగునూరు మండల పరిధిలోని కొండంరాజు పల్లి ప్రాథమిక పాఠశాల, గట్ల మల్యాల ప్రాథమిక పాఠశాల తో పాటు ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు నాణ్యమైన బోధన అందజేయాలని సూచించారు. బియ్యంలో పురుగులు లేకుండా చూసి మధ్యాహ్న భోజనం కచ్చితంగా మెనూ ప్రకారం వడ్డించాలని లేనిచో కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఉపాధ్యాయులకు ఆదేశించారు. కొండంరాజ్ పల్లి, గట్ల మల్యాల ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి బోర్డుపై గణిత సామర్థ్యాలను చేయించారు. గట్ల మల్యాల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో వంద శాతం ఫలితాలు సాధించి, జిల్లాలో కూడా వంద శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ పెంటయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అధికారులు

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో రామ్మోహన్ ఎంఈఓ వరదరాజు లు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ వేణుగోపాల్, పాఠశాల హెడ్మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిబా పూలే వర్ధంతి వేడుకలు



**రామయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేటలో శుక్రవారం జ్యోతిబా పూలే వర్ధంతి వేడుకలు అట్టహాసంగా సాగాయి. ఈ మేరకు స్థానిక జూనియర్ కళాశాల అనుకొని ప్రతిష్టించిన పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం, పూలే సంఘం జిల్లా అధ్యక్షులు పోచమ్మల అశ్విని, శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పాతూరి రాజు, లద్ద నరసింహులు, రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దెల సత్యంలు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే ఆనాటి కాలంలోనే ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. అలాగే నేటితరం యువకులు పూలే సంస్కరణలను ఆదర్శంగా తీసుకొని విద్యా,ఉద్యోగ, రాజకీయపరంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. మహాత్మ పూలే దంపతుల విగ్రహ ప్రతిష్టాపన తర్వాత వారు చేసినటువంటి త్యాగాల గురించి ఈ ప్రాంత వాసులకు తెలిసిందన్నారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు దోమకొండ యాదగిరి,అల్లాడి వెంకటి లు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో నామినేషన్ పత్రాలు



## తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి

**తూప్రాన్ :మేజర్ న్యూస్**

తూప్రాన్ మండలంలోని సర్పంచ్ వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులకు నేటి నుండి ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ పత్రాలు అందుబాటులో ఉంటాయని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు. తూప్రాన్ ఎంపీడీవో నిక పంచాయతీ ఎన్నికల నామినేషన్ కౌంటర్లను తూప్రాన్ రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ జయచంద్రారెడ్డి తూప్రాన్ సీఐ రంగాకృష్ణ ఎస్సై శివానందం ఎంపీడీవో శాలిక తూప్రాన్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్ పత్రాలు తీసుకొని పూర్తి చేయాలని పత్రము పాతదైన పర్వాలేదని ఏమైనా అనుమానాలు ఉంటే ఎంపీడీవోను అధికారులను అడిగి తెలుసుకోవాలని చెప్పారు. స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ డివిజన్లో రెండో విడతలో మనోహరాబాద్ తూప్రాన్ చేగుంట నార్సింగి మండలాలలో అన్ని గ్రామాలలో ఎన్నికల నిర్వహించనున్నట్లు ఎన్నికలకు ఆయా మండలాలలో ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులకు ఎన్నికల ప్రక్రియ గురించి నియామావళి నిబంధనల గురించి తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం ధృవపత్రాలు సిద్ధం చేసుకోవాలని ఆదివారం నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని శనివారం నుండి ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ధృవపత్రాలు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా ఆర్డీవో తెలిపారు. శాంతియుత వాతావరణం లో నామినేషన్లు స్వీకరించడానికి అభ్యర్థులు నిబంధనలు పాటిస్తూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో శాలిక , ఎంపీ ఓ సతీష్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు,

# చోరీ కి పాల్పడిన నిందితుడి అరెస్టు

**తూప్రాన్: మేజర్ న్యూస్**



ఈ నెల 25 వ తూప్రాన్ పట్టణంలో ని ఓ ఇంట్లో చోరీ చేసి విలువైన వస్తువులు దొంగలించిన నిందితుడిని పట్టుకొని అరెస్టు చేసినట్లు తూప్రాన్ సిఐ రంగా కృష్ణ తెలిపారు. ఆయన వివరాలు ప్రకారం శుక్రవారం ఉదయం స్థానిక నర్సాపూర్ రోడ్డు లోని హైవే బ్రిడ్జి వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వెళ్తున్న నిందితుడు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నం చేయగా పోలీసులు అతన్ని పట్టుకుని తనిఖీ చేయగా నిందితుడి వద్ద బంగారం, వెండి, నగదు, వాచ్ లు లభించాయి. అనంతరం విచారించగ తూప్రాన్ లో చోరీ చేసినట్లు తెలిపాడు. నిందితుడి గ్రామం నర్సాపూర్ మండలం పెద్ద చింతకుంట గా గుర్తించారు. దొంగలించిన సొత్తు ను అమ్మకానికి వెళ్తూ పోలీసులకు చిక్కాడు నిందితుడి నుండి 7 తులాలు బంగారం, 37 తులాల వెండి, రెండు విలువైన రెండు వాచ్ లు, 20వేల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివానందం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## నేడు ,రామాయంపేట, నిజాంపేట మండలంలో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**రామాయంపేట మేజర్ న్యూస్**

132/33KV సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, ట్రీ కటింగ్, కరెంట్ తీగల మార్పులు పట్టణ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు చర్యలు మెదక్? విద్యుత్తు శాఖ ఏడీఈ అదయ్య తెలిపారు ప్రజలకు మరింత నాణ్యమైన, అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా చేసేందుకు సబ్?స్టేషన్ల?లో మరమ్మతులు, విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు తదితర పనులు చేపట్టనున్న దృష్ట్యా రామాయంపేట పట్టణంలో , డబుల్ బెడ్ రూమ్, కాట్రల్ , లక్ష్మాపూర్ మరియు జాన్సీ లింగపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో మరియు నిజాంపేట మండలంలోని బాచ్చురాజుపల్లి సబ్?స్టేషన్ల పరిధిలో శనివారం (ఈనెల 29న) ర ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని రామాయంపేట విద్యుత్తు శాఖ ఏడీఈ అదయ్య , తిరుపతి రెడ్డి నిజాంపేట మండల ఏఈ గణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సబ్?స్టేషన్లలో మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల మెయింటెనెన్స్, కరెంట్ తీగలను మార్చాల్సిన అవసరం ఉన్నందున ఈ అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు, రైతులు మరియు విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఏడీఈ అదయ్య, ఏఈలు తిరుపతిరెడ్డి, గణేష్ కోరారు.

# సర్పంచ్ అభ్యర్థిగా పడమటి అనంత్ రెడ్డి నామినేషన్

## సేవలతో గుర్తింపు పొందిన యువ నాయకుడికి గ్రామస్తుల మద్దతు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

గుంతపల్లి గ్రామ సర్పంచ్ పదవికి యువ నాయకుడు పడమటి అనంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ప్రజా సేవలో ముందుండే నేతగా, తన స్వంత నిధులతో గ్రామంలోని పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టిన అనంత్ రెడ్డిగుంతపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేశారు. ఈ క్రమంలో గ్రామానికి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చిన నాయకుడిగా గుర్తింపు పొందారు. నామినేషన్ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. అనంత్ రెడ్డి చేస్తున్న సేవలు, గ్రామ అభివృద్ధికి తీసుకున్న కృషి చూసి ఈసారి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలు తెలిపారు. “అనంత్ చేసిన సేవలకు కృతజ్ఞతగా ఈసారి రికార్డు మెజార్టీ ఇస్తాం” అని గ్రామ పెద్దలు, యువత, మహిళలు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ“గ్రామస్తులు ఇచ్చిన ప్రేమ నాకు ప్రేరణ. గుంతపల్లిని మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఇవ్వాలి. గ్రామానికి కావలసిన ప్రతి సదుపాయం, ప్రతి సంక్షేమం అందించడానికి కట్టుబడి ఉంటాను” అని తెలిపారు. అనంత్ రెడ్డి గ్రామస్తులకు చేరువై పనిచేసే నాయకుడిగా ప్రజల్లో మంచి ఆదరణ పొందుతున్నారు.

# డీటీ పోస్టు భర్తీ... పనులన్నీ ఫాస్ట్



తూప్రాన్ మండల రెవెన్యూ కార్యాలయంలో కీలకమైన డిప్యూటీ తహసీల్దారు పోస్టు ఐదు నెలల నుంచి ఖాళీగానే ఉంటోంది. ఫలితంగా అన్నిరకాల ఫైళ్ల క్లియరెన్స్ పనులు నత్తనడకన కదులుతున్నాయి. ఈ అధికారి చూడాల్సిన బాధ్యతలను ఒక్క తహసిల్దారే చూసుకుంటూ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. తూప్రాన్ మండలంలో రెవెన్యూ, భూ సమస్యలు, భూభారతి అర్జీలు విపరీతంగా ఉంటున్నాయి. కార్యాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి పనిభారం ఎక్కువగా ఉంటుంది. ఇరుకైన గదులు, పైగా పని వత్తిడి పెరిగి సకాలంలో ఏ పనులూ జరగడంలేదు. అర్జీదారులు రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరిగిపోతున్నారు. పనులు జరుగక విసుక్కుంటున్నారు. తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు పోస్టే అతి ముఖ్యమైంది. ఆఫీసులో ప్రతి ఫైలు కదలాలంటే, ప్రతి లెటర్ కావాలంటే డీటీ క్లియర్ చేస్తేనే తహసీల్దారు టేబుల్ పైకి వెళుతుంది. అలాంటి ముఖ్యమైన పోస్టును ఉన్నతాధికారులు ఐదు నెలలుగా భర్తీ చేయకుండా పెండింగులో ఉంచుతున్నారు. తహసీల్దారు రెండు పదవులను చేయలేక ఇబ్బందిపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. డీటీ పోస్టు ఖాళీగా ఉండడంతో రెవెన్యూ ఆఫీసు పనులన్నీ నత్తనడకన సాగుతున్నాయి. దీనిపై సూర్య దినపత్రికలో కథనం రావడంతో స్పందించి తూప్రాన్ కు మళ్ళీ నూతన డీటీని నియమించారు. దీంతో ప్రజల సమస్యలు చకచకా తీరడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**- సూర్య కు స్పందన**

**తూప్రాన్ : మేజర్ న్యూస్**

# గంజాయి కేసులో ఐదేళ్ల జైలు శిక్ష

## రూ. 25,000 జరిమానా..

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

ఒరిస్సా నుంచి ఐదు కిలోల గంజాయిని అక్రమ రవాణ చేసిన సరజిత బిశ్వాస్ (36) అనే ఒరిస్సా మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన నిందితుడికి సంగారెడ్డి ఫస్టు క్లాస్ అడిషనల్ సేషన్ కోర్టు న్యాయమూర్తి జయంతి ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటురూ. 25 వేల జరిమానా శుక్రవారం విధించారు. 2019లో ఒరిస్సా నుంచి గంజాయిని సంగారెడ్డిలో అమ్మకానికి తీసుక వచ్చిన బిశ్వాస్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై హెచ్ఏ మోహన్ కుమార్ పట్టుకున్నారు. ఈ కేసును సంగారెడ్డి సీఐగా ఉన్న మధుబాబు కేసు నమోదు చేసి దర్యాపు చేశారు. ఈ కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష విధించారు. ఇదే రోజు మరో కేసులో నలుగురికి పదేళ్ల పాటు శిక్షలు విధించారు. సంగారెడ్డిలో రెండు కేసుల్లో ఐదుగురికి శిక్షలు పడడానికి కృషి చేసిన ఎక్సైజ్ సిబ్బందిని మెదక్ డిప్యూటి కమిషనర్ జె.హరి కిషన్, ఈఎస్ శ్రీనివాసరావులు అభినందించారు





# తూప్రాన్ మండలంలో 14 గ్రామ పంచాయతీ, 114 వార్డులకు ఎన్నికలు

**తూప్రాన్: మేజర్ న్యూస్**

గ్రామ పంచాయతీ 2వ సాధారణ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ మరియు వార్డు సభ్యుల నామినేషన్ కేంద్రాలను నామినేషన్ కేంద్రం 1 లో వెంకటాయిపల్లి, గుండ్రెడ్డిపల్లి, దాతర్పల్లి. నామినేషన్ కేంద్రం2 లో ఇస్లాంపూర్, వెంకటరత్నపూర్, నాగులపల్లి, వట్టూర్, నామినేషన్ కేంద్రం%-%3 లో కోనాయిపల్లి, మల్కాపూర్ , నర్సంపల్లి. నామినేషన్ కేంద్రం 4 లో ఇమాంపూర్, ఘనపూర్, యావాపూర్, కిష్టాపూర్ గ్రామాలకు సంబంధించిన నామినేషన్ స్వీకరించబడును అని తెలిపారు. ఎంపీడీవో షాలిక ఎంపీఓ సతీష్, తదితరులు పాల్గొన్నారు,

# సబ్బండ వర్గాల ను మోసం చేసిన ప్రభుత్వం.కాంగ్రెస్ ప్రభుత్వం.

**కురవి నవంబర్ 28,మేజర్ న్యూస్ (సూర్య):**

సబ్బండ వర్గాల ను మోసం చేసిన ప్రభుత్వం.కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి రెడ్యానాయక్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విధిలేని పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తుందని ఆయన రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం సీరోల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో స్థానిక సర్పంచ్ ఎన్నికల పై బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి రెడ్యానాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రెడ్యానాయక్ మాట్లాడారు.తప్పని పరిస్థితుల్లో కోర్టు ఆదేశాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వచ్చి చావో రేవో తెలుసుకోవాలని పార్టీ గుర్తులు లేని ఎన్నికలు నిర్వహిస్తుందని అన్నారు.ఎంపీటీసీ,జెడ్పీ టీసీ ఎన్నికలు పక్కకు పెట్టి బి సి రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ తుంగలోకి తొక్కి ఎన్నికలు నిర్వహించడం విడ్డూరం గా ఉందని విమర్శించారు.ప్రధాని బడేభాయ్ సి ఎం చోటేభాయి అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చేవారని నిజంగా బీ సి లపై ప్రేమ వుంటే ప్రధానిని అభ్యర్థించేవారని ఎద్దేవా చేశారు .చిత్తశుద్ధి ఉంటే చేయించిన కులగణన ఎటుపోయిందని ప్రశ్నించారు.మాజీ సి ఎం కెసిఆర్ చేయించిన సమగ్ర సర్వే లో బీ సి లు 51 శాతం లెక్క తేలిందని అన్నారు.గద్దెనెక్కేందుకు కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ సభలో బీ సి లకు 42 శాతం రిజర్వేషన్ ఎటుపోయిందని ఆయన ప్రశ్నించారు.పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తమ గళాన్ని వినిపించక పోవడం తో వారి వైఖరి ఏంటో ప్రజలకు తెలిసి పోయిందని అన్నారు .బూటకపు హామీలు మభ్యపెట్టే మాటలు తప్ప మరేది లేదన్నారు.బీ సి లకు 25శాతం అన్నారు కానీ 17 శాతం లేదంటు తెలివితక్కువ రిజర్వ్నల్ల తో ఎన్నికలు రిజర్వేషన్లు నిర్వహిస్తుందని అన్నారు.ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు కావట్లేదని అన్నారు.బీ సి లకు 20వేలకోట్లు ఎటుపోయినాయో కానీ 20రూపాయలు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్లు ఇవ్వలేదని,బీ సి లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెప్పాలని అన్నారు . కార్యకర్తలకు ముఖ్య సూచనలు, సలహాలు చేశారు.రానున్న సర్పంచ్ ఎన్నికలలో సీరోల్ మండలంలో గులాబీ జండా ఎగరవేయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీలో కష్టపడుతున్న ప్రతి ఒక్క నాయకులకు కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, పార్టీ నిర్ణయించిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించే దిశగా అందరూ కృషి చేయాలని అన్నారు

# మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**రేగోడు మేజర్ న్యూస్:**



అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నివాసంలో శుక్రవారం రేగోడు మండలంలోని కొత్వాల్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూకొత్వాల్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సుధాకర్ ,సురేందర్, సతీష్,అరుణ్,సావిత్రి, రమేష్ , దశరథ్ నాయక్ లు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ సర్పంచ్ రవి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ లో చేరిక:



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా కొల్చారం మండలం లో పైతర గ్రామ మాజీ ఎంపీటీసీ బిఆర్ఎస్ లో చేరిక కెసిఆర్ నర్సాపూర్ స్థానిక ఎమ్మెల్యే చేస్తున్నటువంటి అభివృద్ధి లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్ఎస్ పార్టీలో కి పైతర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు కృష్ణారెడ్డి కుమ్మరి చందర్ ఎర్ర మల్లేశం పట్ట మోహన్ బోయినినర్సింలు మారెల్లి కుమార్ బిక్షపతి ఈటెల ఏసు వెంకట్ కుమార్ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోని చేరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కొల్చారం మండలం అధ్యక్షుడు గౌరీ శంకర్ కొల్చారం మండలం యువ నాయకుడు సంతోష్ రావు యువత ఐకాన్ రవితేజ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ, స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**


వట్టిపల్లి మండలంలోని పోతుల బొగుడ చంటి ప్రభు ఫామ్ హౌస్ లో శుక్రవారం నాడు స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం ఏర్పాటు చేసినారు .ఇట్టి సమావేశంలో మాజీ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ! ప్రతి గ్రామంలో సర్పంచ్ గా, వార్డు మెంబర్లు పోటీ చేసి, గెలుపొందాలన్నారు గెలుపొందడానికి కార్యకర్తలకు ఫలు సూచనలు , పాటించవలసిన నియమ నిబంధనలు తెలిపినారు. ఈ సమావేశంలో బిబి పాటిల్ ,గోదావరి అంజిరెడ్డి తో పాటు, అందోల్ నియోజకవర్గ ఇంచార్జి జగదీశ్వర్, గంగ జోగినాథ్ ,బసవరాజ్ , చంటి ప్రభు వివిధ మండలాల అధ్యక్షులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణా రాష్ట్ర అంబేద్కర్ సేవ సమితి ఇంచార్జి



**దుబ్బాక మేజర్ న్యూస్...**
దుబ్బాక మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి శ్రీ రేణుక మాత అమ్మవారిని దర్శించుకున్న ఇంటర్నేషనల్ అంబేద్కర్ సేవా సమితి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ భూ%శీ%పల్లి భీమ్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా అమ్మవారిని దర్శించుకోవాలని అనుకున్నాను కానీ శుక్రవారం రోజున అమ్మవారి దర్శించుకునే భాగ్యం కలిగిందని కోరిన కోరికలు తీర్చే అమ్మవారిగా భక్తులకు దర్శనమిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతూ ముందుకు వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక మాత దేవాలయ కమిటీ చైర్మన్ ఏల్పుల మహేష్ క్యాషియర్ కొండ్ర యాదగిరి కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాళ్తే వెంకటేశం బిట్ల పరశురాములు ( బి పి ఆర్ ) రాళ్ల బండి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అంటరానితనం, కుల వివక్షను రూపు మాపిన ఘనత జ్యోతిరావు పూలే....



**అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్**
మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా భూంపల్లి గ్రామంలోని మహనీయుల విగ్రహాలకి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ... సమాజంలోని అంటరానితనం, కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి, సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి, తన జీవితాన్ని ధార పోసిన మహాత్ముడు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని గుర్తు చేస్తూ మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జన్నారెడ్డి, బోయ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దోమకొండ నర్సింలు, మాజీ వార్డ్ సభ్యులు బొల్లు స్వామి, మాజీ ఉపసర్పంచ్ పర్స స్వామి, పూలే కమిటి అధ్యక్షులు కుమ్మరి రాజు, సుందరి రాజి రెడ్డి, జంగం నాగరాజు, రాచకొండ రమేష్, ప్రవీణ్, ఉడిది నర్సింలు, పర్స ప్రవీణ్, రంజిత్, రమేష్,రాజు, వెంకటి, బొట్ట రాజు, షాబుద్దీన్ పాల్గొన్నారు.

# బండి నర్సగౌడ్ సతీమణి భాగ్యలక్ష్మి మరణం చాలా బాధాకరం.

### తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్

**అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్...**



అక్బరు పేట-భూంపల్లి మండలం పోతారెడ్డి పేట గ్రామ వాస్తవ్యులు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పారిశ్రామిక చైర్మన్ బండి నర్సగౌడ్ సతీమణి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా ఈరోజు చైర్మన్ వెంకటయ్య ఆవిడ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుం సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మాజీ ఏఎంసి చైర్మన్ చింతల జ్యోతి కృష్ణ, చంద్ర సాగర్, దమ్మగౌని బాల, పెంట గౌడ్, పాతూరు వెంకటరెడ్డి, కాకి కొండల్, ఎర్రోళ్ల రాజు, దయాకర్ రెడ్డి, బండి మురళి, చిట్టబోయిన రాజు, అంజగౌడ్, హకీమ్, గౌడ సంఘం సభ్యులు ఉన్నారు.

# నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించిన మెదక్ ఆర్డిఓ రమాదేవి

**రేగోడు మేజర్ న్యూస్:**
మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ఏర్పాట్లను మెదక్ ఆర్డిఓ రమాదేవి రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ నామినేషన్ వేయడానికి వచ్చిన వారికి ఎలక్షన్ కమిషనర్ నిబంధనల ప్రకారమే అనుమతించాలని,ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సిబ్బంది నామినేషన్లు వేసేవారికి సహకరించాలని, అధికారులకు సూచించారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆర్డిఓ అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి ఎంపీడీవో సీతారావమ్మ, తహసిల్దార్ దత్త రెడ్డి,గిరిధవార్ శరణప్ప,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా రెండవ రోజు రేగోడు మండలంలో 18 గ్రామపంచాయతీలకు గాను 17 మంది సర్పంచ్ అభ్యర్థులు,11 మంది వార్డు సభ్యులు నామినేషన్లు వేసినట్లు మండల ఎన్నికల అధికారి ఎంపీడీవో సీతారావమ్మ పేర్కొన్నారు.



# డాక్టర్ హేమరాజ్ సింగ్ ని సన్మానించిన డయాలసిస్ అపెక్స్ ప్రధాన కార్యాలయ బృందం..

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో డయాలసిస్ సేవలలో ఉత్తమ ప్రతిభను కనబరచి తెలంగాణ రాష్ట్రము లోనే రెండవసారి ప్రథమ స్థానంలో రావడానికి కృషి చేసిన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ను అపెక్స్ ప్రధాన కార్యాలయ బృందం శుక్రవారం రోజున సన్మానించడం చేశారు. ఏరియా హాస్పిటల్ దుబ్బాక మెడికల్ సూపరింటెండెంట్ డయాలసిస్ రోగులకు అన్ని రకాల సౌకర్యాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయడములో కీలక పాత్ర పోషిచడం వలన డయాలసిస్ రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిచడం జరుగుతుందన్నారు. అందుకే దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రి అన్ని రంగాలలో ముందు ఉండటం జరుగుతుందన్నారు. అదేవిధముగా దుబ్బాక డయాలసిస్ సిబ్బంది రోగుల పట్ల ప్రేమతో సేవలను అందిస్తున్నందుకు చాలా గర్వాంగా ఉందనీ డాక్టర్ హేమరాజ్ సింగ్ అన్నారు. ఈకార్యక్రమంలో డయాలసిస్ ప్రధాన కార్యాలయ కిషోర్ కుమార్ కిషన్ జీవన్ డయాలసిస్ సిబ్బంధి శేఖర్ సురేష్ స్వామి మనసా వివేక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తీక గౌడ్..



**దుబ్బాక మేజర్ న్యూస్....**
దుబ్బాక మున్సిపాలిటీ 5వ వార్డు పరిధిలో రిటైర్డ్ హెడ్‌మాస్టర్, దుంపలపల్లి గౌడ సంఘం అధ్యక్షులు అధికం బాలేశం గౌడ్ తల్లి అధికం సత్యమ్మ (వయసు 108 సంవత్సరాలు) శుక్రవారం రోజున పరమపదించారు. ఈ మరణ వార్త తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్. వారి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి సత్యమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి మహేందర్ గౌడ్ దుబ్బ రాజా గౌడ్ పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.

